రచన
ఇంటింటిపత్రిక



మే, 2009 సంచిక నెం.

**~~197~~ 198**

మే సంచిక తయారీలో, పనుల ఒత్తిడి కారణంగా, దొర్లిన పొరపాటు మూలకంగా ఆ సంచిక నెం.197గా ముద్రితమైంది. దాన్ని సంచిక నెం. **198**గా పరిగణించవలసిందిగా మనవి.

– సంపాదకుడు

సంపుటి : 9
సంచిక : 3
జూన్ : 2009

# రచన ఇంటింటిపత్రిక

199

పేజీలు : 100
వెల : రూ. 25/-

ముఖచిత్రం : **నేస్తం....నేస్తం** చిత్రకారుడు : **ఐ.జె.సన్యాసిరావు**

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

| | | |
|---|---|---|
| అనగనగా ఒక మంచి కథ : | | |
| యవనిక | - వై.యస్.లత | 12 |
| కథాపీఠం కథ : నీడ వదిలిన జాడలు | - 'శివాని' | 51 |
| కొలిమి | - మేరెడ్డి యాదగిరిరెడ్డి | 62 |
| ముసుగు | - అవసరాల రామకృష్ణారావు | 70 |
| మాయ సోకని పల్లె | - పి.వి.శేషారత్నం | 74 |
| కథాప్రహేళిక కథ :: విధివ్రాత | - పాలెపు బుచ్చిరాజు | 86 |
| మూడు కృతజ్ఞతలు | - మూలా రవికుమార్ | 90 |
| ఉట్టి (మైక్రో కథ) | - ఛాయామల్లిక్ | 94 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| ఉత్తర రచన | | 6 |
| పజిలింగ్ పజిల్ - 199 | నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర | 8 |
| సాహితీ వైద్యం | - వసుంధర | 40 |

## సీరియల్ రచనలు

| | | |
|---|---|---|
| మహాద్భుత మందుల మాంత్రికుడు | - *కవన శర్మ* | 17 |
| రాధాకళ్యాణం | - *అల్లాడ స్నేహలత* | 81 |
| అమెరికామెడీ కబుర్లు | - *వంగూరి చిట్టెన్ రాజు* | 95 |

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో........**

**స్వదేశాంధ్ర కథకులు.... బలభద్రపాత్రుని రమణి : మంధా భానుమతి తదితరులు...**

**వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి కథల పోటీల్లో బహుమతులు పొందిన విదేశాంధ్ర కథకులు -**

**నిర్మలాదిత్య : రామలింగశర్మ దంతుర్తి**

**కల్పన రెంటాల : లత కందికొండ**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 - 2761 2041

***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ఎప్పుడైనా కథల పోటీల్లో బహుమతులు పొందిన కథలతోపాటుగా మరికొన్ని కథలు కూడా వాటికి దీటుగా ఉంటుంటాయి. అందుక్కారణంబహుమతుల సంఖ్య పరిమితంకావటమే! అయినా ఆలాంటి దీటైన కథలను ఉత్తమాభిరుచి కలిగిన కథాభిమానులు చులాగ్గా గుర్తించి మెచ్చుకుని ఆనందపడిపోతుంటారు. అలాంటి సందర్భమే ఇటీవల మేము నిర్వహించిన *'ఆహ్లాదకర కథల పోటీ'*లో కూడా తటస్థపడింది.

న్యూ ఢిల్లీ నుంచి ఒక కథాభిమాని *'మొగలి పువ్వు'* కథ గురించి ఇలా రాశారు :

"నేను చదివిన కొన్ని కథలలో ఇమిడివున్న బలమో, లేక నాలోని ఒక బలహీనతో తెలియదు కానీ అవి చదవగానే ఆనందంతో మనసు నిండిపోతుంది. ఇలాటి కథలు రాయగలవారు మనలో ఉన్నారని గర్వం, తృప్తీ కలుగుతుంది.

*'రచన'* ఏప్రిల్ 2009 పోస్టల్ వారి దర్మమా అని నాలుగు రోజుల క్రితమే అందింది. అందులో *'మొగలి పువ్వు'* అన్న కథ ఎంతగానో ఆకర్షించింది. మణి, రత్నం, శేషు వంటి నామధేయాలు మగవారివా, ఆడవారివా అన్న విషయం స్పష్టంగా చెప్పక తికమక పెడతాయి. ఈ కథా రచయిత(త్రి)ని నేను ఎరగను. ఎందుచేతనో పరిచయం కాలేదు.

తొలి రోజులలోని మధురిమలు, దాంపత్యంలో ఆవిరైపోయి యాంత్రికత చోటు చేసుకోవడం, సుమధుర కావ్యం లాంటి సంసారం కాస్తా కొరుకుపడని వచనంలా మారిపోవడం ఇతివృత్తాలుగా కథలు ఇదివరలో వచ్చి వుండవచ్చును. కానీ ఈ కథలో సానుకూల దృక్పథంతో సవరించుకోవడం చాలా నేర్పుగా, చమత్కారంగా, విలక్షణంగా సాగింది.

షడ్రసోపేతంగా వడ్డించిన విస్తరిలాటి దాంపత్యం పొరపాటున కొనలో చిరిగిపోతే ఒకరినొకరు తప్పుపట్టి విస్తరంతా చింపి నేలపాలు చేసుకోకుండా సవరించుకోవచ్చని చెప్పి – 'విశ్వనాథ సత్యనారాయణ' పేరును సమయోచితంగా వినియోగించి ఉత్కంఠతో చదివించడం; జతగా వుండే పాదరక్షలను ఉపమానంగా తీసుకోవడం; సంభాషణల హాయిగా సాగించడం మెచ్చుకోదగ్గ విషయాలు."

అంతేకాదు – 'మొగలి పువ్వు' కథారచయిత్రికి అందజేయమని వెయ్యిన్నూటపదహారు రూపాయల నగదు స్వయంగా అందజేశారు. అయితే తన పేరు మాత్రం వెల్లడించవద్దని మరీమరీ కోరారు. ఆ కారణంగా వారి పేరును ప్రకటించలేకపోతున్నాము.

చిన్న కొస మెరుపు – ఆ కథాభిమాని *'రచన'* పాఠకులకు సుపరిచితులైన ఒక ప్రసిద్ధ కథకుడు!

**199**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



10 కథలతో వెలువడిన ఈ నెల 'రచన' (ఏప్రిల్, 2009) సర్వాంగసుందరంగా వుంది. యాభై – అరవై దశాబ్దాలలో వచ్చిన పాకెట్ సైజు బుక్స్ మీది సంపాదకీయం చాలా కాలం తర్వాత గడిచిపోయిన ఆ పాత జ్ఞాపకాలని కళ్ళముందుంచి నట్లైంది. కొమ్మూరిగారి యుగంధర్, విశ్వప్రసాద్‌గారి భగవాన్, టెంపోరావ్‌గారి వాలి, వై.వి.రావుగారి కాళిదాస్, జి.వి.జి. గారి వామనరావు మున్నగు పాత్రలు పాఠకుల హృదయాల్లో శాశ్వత ముద్ర వేసుకుని, నిజంగా ఆ పాత్రలు ఆ వూరిలో (మదరాసులో) వున్నాయోమోనని మాలో చాలామంది సందేహించేవారంటే – కాల్పనిక సాహిత్యానికివున్న ప్రజాదరణ వ్యక్తమౌతోంది కదా!

*– అత్తివిల్లి బాలసుబ్రహ్మణం (హైదరాబాద్)*

ఈనెల 'రచన' చూడగానే ఎంతో ఆనందపడ పోయాను. 'రచన' ముఖచిత్రం వెరైటీగా ఇలా తీర్చిదిద్దడం మీకే ప్రత్యేకం అని వేరే రాయనవసరంలేదు. 60–70ల్లో 'విశ్వప్రసాద్'గారి గాఢాభిమానుల్లో నేనొకణ్ణి. ఆయన గురించి నాకు తెలియని విశేషం ఈ నెల ముఖచిత్రం తెలియజెప్పింది. ఆయన గురించీ, ఆయన రచనల గురించీ కొన్ని జ్ఞాపకాలు మీకు రాయాలనిపించి రాస్తున్నాను. కానీ నాకంటే మీకే ఆయన గురించి ఎక్కువగా తెలిసిఉంటుంది కదా!

'విశ్వప్రసాద్'గారు రచించిన డిటెక్టివ్, సాంఘిక, జానపద, పౌరాణిక నవలలు అన్నీ కాకపోయినా కొన్నయినా నేను చదివాను. ఆ కొన్నింటితోనే 60–70ల్లో మద్రాసు వెళ్ళి ఆయన్ని చూడాలనే కోరిక గాఢంగా కలిగి, అది తీరనేలేదు. ఆమధ్యనే (కరక్టుగా తెలియదు) ఆయన గతించారని కూడా విన్నాను. విశ్వ ప్రసాద్ రచించిన డెటెక్టివ్ నవల్లోని 'భగవాన్' పాత్ర ఎంత విలక్షణంగా ఉండేదంటే – చెప్పడానికే అసాధ్యం. 'భగవాన్' అన్నాడు అని ఏకవచన ప్రయోగం ఆయన రచనల్లోనే కనిపించేదికాదు. "అన్నారు భగవాన్ – విన్నారు భగవాన్" – ఇలా ఉండేవి ఆ వాక్యాలు, నాకు తెలిసున్నంతవరకూ. 70ల్లో 'భగవాన్ పబ్లికేషన్స్' పేర ఆయనకో ఉత్తరం రాస్తే " 'జానీవాకర్' సీరియల్ 5 పుస్తకాలూ మీ దగ్గర ఉంటే పంపించ గలరా?" అంటూ జవాబుగా రాసిన ఆయన ఉత్తరం ఇప్పటికీ నాదగ్గర ఉంది. 'అపరాధ పరిశోధన'లో ఆయన స్పెషల్ ఇంటర్వ్యూ ఒకటి చదివినగుర్తు. 'దేశం కోసం చస్తే ఏం?' – 'విశ్వశోభ' – 'ప్రపంచ ప్రేయసి' – ఇలాంటివెన్నో డిటెక్టివ్ నవలలూ – "మాయలాడి – జోకర్ – జానీవాకర్ – రాజా రాణి" లాంటి సీరియల్ డిటెక్టివ్ పుస్తకాలూ – 'విశ్వప్రభ'లాంటి జానపద నవలలూ – "పిక్‌పాకెట్ – వేశ్య' లాంటి సాంఘిక నవలలు – 'హాయి హాయి ఈ రేయి" – ఎంతగానో ఇష్టపడి ఆ రోజుల్లో చదివిన చిన్న నవల. 'శకుంతల' లాంటి పౌరాణిక నవలలే కాకుండా, "కన్నీరా? పన్నీరా?" – ఇదీ ఆయనదే! నారాయణరెడ్డి / కిరణ్‌కుమారి (వీరిద్దరూ ఎవరో మాలాంటి పాఠకులకు ఇప్పటికీ తెలియదు మరి!)తో ఆయన కూడా రాసిన 'భారతం' – 'రామాయణం' ఆ రోజుల్లోనే ఎంతో ప్రత్యేకతగా ఉండేవి.

నాకు తెలిసేసరికే ఉన్న – కొమ్మూరి సాంబశివ

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు.* **మే, 2009** *'రచన'లో ప్రచురింపబడిన –* ***అమృతవర్షిణి : పాండ్రంకి సుబ్రమణి; ప్రియమైన నీకు : కృష్ణప్రియ*** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

రావు – టెంపోరావ్ – కృష్ణభగవాన్ – భయంకర్ లాంటి వారెందరో ప్రముఖులు ఉన్నా వారందరిలో 'విశ్వప్రసాద్'కి పాఠకలోకంలో ఓ ప్రత్యేకత, క్రేజ్ ఉండేది. ఆయన ఎన్నో ఇతర పత్రికలు కూడా నడిపినట్టు గుర్తు. అందులో 'సుహాసిని' అనీ ప్రత్యేకంగా కథల మాగజైన్ – ఏవో రెండు, మూడు చూసిన గుర్తు. 'రౌడీరాణి' సినిమా కథ + 'జగత్‌కిలాడీలు' కూడా ఆయనవే. 70ల తర్వాత 'రంగనాథ్/దీప'లతో ఆయన ఏదో సినిమా నిర్మాణం ప్రారంభించి– మధ్యలోనే ఆపినట్లుగా వార్తలు వచ్చాయి.

అయితే 70 తర్వాత ఆయన తరం రచయితల ప్రతిభ వెనుకపడింది. దానితో తరువాతి తరంవారికి ప్రాచుర్యం తెలియనట్టే. ఇప్పుడు – తిరిగి ఆ రచనల ప్రత్యేకత ఏమిటని ఆలోచిస్తే – ఇదీ అని చెప్పగలగేది... ఏదీ చెప్పలేకపోయినా – అవి చదవడంలో ఆసక్తీ – ఆ తరం ఆ బాణీ రచయితలపట్ల ఇప్పటికీ ఉన్న గౌరవ భావమే – ఈ ఉత్తరం రాయడానికి కారణం అయ్యింది. 'విశ్వ ప్రసాద్'గారు రచనల ద్వారానే బాగా సంపాదించారనీ – కానీ నిలుపుకోలేకపోయారనీ కూడా అభిమానులం వింటూండేవారం. ప్రత్యేకించీ – 'ఆయన కుటుంబం' గురించీ కూడా మాలాంటి అభిమా నులకు ఏమీ తెలియనట్టే.

'విశ్వప్రసాద్' గుర్తుకొచ్చినప్పుడు ఇప్పటితరం వారికి అలాంటివారి గురించి ఏమీ తెలియదుకదా! అని బాధగా అనిపిస్తూంటుంది.

ఈ నెల మీ ప్రత్యేక ఆకర్షణతో – మాలాంటి అభిమానుల్ని ఎంతో సంతోషపెట్టారు మీరు. మీ కెప్పటికీ కృతజ్ఞులం! ఇక మన 'రచన' గురించీ :

'రచన'లోని కథలన్నీ చాలా బాగుంటున్నాయి.

"చాలా ప్రత్యేకమైన శ్రద్ధతో మీ ఎంపిక" అని తెలిసిపోతున్నది.

ఇక వసుంధర "సాహితీపద్యం" సంవత్సరాల తరబడీ మమ్మల్ని అలరిస్తూనే ఉన్నది. వసుందరగారు పరిచయం చేస్తే ఒక్కో కథాసంపుటం ప్రత్యేకతా – మీకూ తెలుస్తూనే ఉన్నది.

ఎప్పటికీ ఈ శీర్షిక ఇలాగే ఉంచేలా చూడండి!

మరో సూచన : నాకు పరిచయం ఉన్న 60–70ల్లోని "ఆంధ్రప్రభ – ఆంధ్రపత్రిక"లోని సీరియల్ నవలల రచయితల/రచయిత్రుల గురించి ఏదైనా మీరే తెలియజేస్తే బాగుండుననీ ఉంటుంది. ఉదా :– 'ఆంధ్రప్రభ'లో 'సత్యప్రభ' సీరియల్ రచయిత 'వసిష్ట' అని ఉండేది. ఈయనే మరో సీరియల్ కూడా రాశారు అందులోనే. "మనం మిగిలేం"–"లోకం పోకడ" – "తెగినతీగలు"– ఏటి ఒడ్డున నీటిపూలు – కె. మీరాబాయి "మనిషి–మమత" – సుమలత – ఇలా ఎందరో రచయిత్రుల రచనలు ఆరోజుల్లో ఎంతో బాగుండేవి – ఆరోజుల నుండి – ఇప్పటికీ వెలుగులో ఉన్నవారి గురించి ఇందులో నేను రాయలేదు – అలాగే 'ఎమెస్కో' పాకెట్ బుక్స్‌లో ఎందరో ప్రముఖ రచయితలు ఉన్నారు. వారంతా ఇప్పుడు ఏమయ్యారూ? అని అనిపిస్తూంటూంది. 'విశ్వప్రసాద్'గారి గురించిన 'అభినందన'తో ప్రారంభించిన ఈ ఉత్తరం–ఏక పద్ధతిగా లేని నా ఆలోచనలతో మీకు చదవడానికి ఇబ్బంది కలిగిస్తే క్షమార్హుడను! కానీ ఇలా ఎన్నో సందేహాలు, అనుమానాలు – రాసుకుఉనే 'అర్హత' ఉన్న వ్యక్తి మీరొక్కరే! ఉత్తరాలు రాయడం అనే అలవాటు ఎన్నో సంవత్సరాల క్రిందటే ముగిసిపోయింది కనుక – ఈ ఉత్తరం మీకు చదవడానికి అసౌకర్యం అనిపిస్తే మరోసారి క్షమించండి!

*– గెడా రంగారావు (హైదరాబాద్)*

రచయితలు శ్రీ విశ్వప్రసాద్‌గారు, శ్రీ పేకేటి శివరామ్‌గారు తాము సృష్టించిన "హీరో" గురించి ఆరోపణలు చేసుకోవడం చాలా హాస్యాస్పదంగా అన్పించింది. దీని విషయమై సంపాదకులు 'శాయి'గారి సంపాదకీయం అద్భుతం. శాయిగారు పేర్కొన్నట్లుగా ఒకే ఆలోచన, ఒకే భావన ఇద్దరికి వచ్చిందన్నది నగ్నసత్యం. ఎందుకంటే ఒక రచయిత సృష్టించిన హీరో పేరును మరొక రచయిత కాపీ కొట్టాల్సిన పనిలేదు. అంతకంటే మంచిపేరు ఆ హీరోకు ఆపాదించుకోవచ్చు. కాబట్టి రాబోయే రచయితలు ఆరోపణలు వదిలిపెట్టి ముందుకు సాగి మరిన్ని అద్భుత రచనలు సాగించాలని ఆశిద్దాం.

*– కె.వి.వి. సత్యనారాయణ (వేట్లపాలెం)*

# యవనిక

అనగనగా ఒక మంచి కథ...



**వై.యస్.లత**

బస్ స్టాప్.

కంటిచూపు దూరంలో బస్ స్టాప్.

ఆమె కళ్లు వెదికేయి. వెదికి, వెదికిన కళ్లు కనబడగానే ఆమె కళ్లు వాలిపోయేయి. వాలి వుండలేక మళ్ళీ ఆమె కళ్ళు యెదుటి కళ్ళతో చూపులు కలిపేయి.

ఆ కళ్లు పలకరింపుగా చిరునవ్వు నవ్వాయి.

తక్కున చూపులు మరల్చుకుంది ఆమె.

'అవే చూపులు. అవే కళ్లు, అదే మనిషి....కానీ యెక్కడా చూసిన గుర్తు రావటం లేదు. చూసుంటే యెక్కడ?...'

రెండ్రోజుల యీ ఆలోచన ఆమె నీవేళ మరీ మరీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

ఆ రోజు –

బస్సు కోసం యెదురుతెన్నులు చూస్తూ నిలబడింది ఆమె. అల్లంత దూరం నుంచి వస్తున్న అతన్ని చూడగానే ఉలిక్కిపడ్డది. ఎక్కడో తెలిసిన ముఖం. ఎక్కడబ్బా అని ఆలోచన...ఎంతకీ తెగని ఆలోచన.

టెరికాట్ పాంట్...టెర్లిన్ షర్ట్. ..ఉంగరాల జుట్టు....సన్నని మీసకట్టు. ....మనిషి దగ్గరయినకొద్దీ 'ఎవరబ్బా! ఇతగాడు – బాగా తెలిసిన మనిషిలా అన్పిస్తున్నాడే....యెక్కడ చూశాను?' అనుకుంటూ దీర్ఘాలోచనలో పడిపోయింది.

ఇంతలో బస్సు – అతగాడ్నొదిలేసి ఆమె బస్సెక్కింది. బస్‌లోంచి ఆమె చూపులు వెనుదిరిగి అతని చూపుల్తో కలిసేయి.

అతని కళ్ళు నవ్వేయి.

ఆఫీసులో వేళ్లు టైపుమిషన్ మీద చకచకా పరుగులు తీస్తున్నా అతన్ని గురించిన ఆలోచనలు ఆమెను వీడలేదు.

ఒకటికి రెండు రోజులు గడిచేయి. ఆ రెండు రోజులూ అతని పలకరింపు నవ్వు ఆమెని వెంటాడి వేపుకుతింది. 'ఏదైనా సినిమఅలో పాట రేడియోలో వచ్చినపుడు ఆ పాట యే సినిమాలోదో జ్ఞాపకం రాకపోతేనే.....జ్ఞాపకం వచ్చేవరకూ తోచక కొట్టుకుపోతుందే తను....అలాంటిది యీ శాల్తీ మూడ్రోజుల నుండి తెలిసిరాక పోతే....తెలిసిరాక నన్ను యిబ్బంది పెట్టి చంపుతున్నాడే – ఎక్కడో చూసేనితన్ని యిదివరకు – అది మాత్రం నిజం! కొంతమందిని చూసినపుడు, యిలాగే యిదివరకు చూసినట్లు అనిపిస్తుంది. ఊరో అంటారు గానీ – ఆ తాలూకు మనిషికాడితగాడు. సరిగ్గా ఇతన్నే – ఇతన్నంటే ఇతన్నే – ఇదివరకు చాలాసార్లు చూసింది తను. ఎక్కడయి వుంటుంది?' అనుకుంటూ ఆమె తనకు తెలిసిన, పరిచయమున్న మొహాలన్నీ గుర్తుకు తెచ్చుకో సాగింది.

'స్కూల్...కాలేజీ....టైప్ ఇన్‌స్టిట్యూట్....ఆఫీసు...ఊహుఁ....'

ఎంతగా ప్రయత్నించినా ఆమె అతగాడ్ని గుర్తించలేక పోతోంది.

'ఇంక యీ సస్పెన్స్ భరించలేను. 'మిమ్మల్నెక్కడో చూసేను. ఎక్కడ చూశానో యెంతకీ జ్ఞాపకం రావడం లేదు. ఎక్కడ చూసేనంటారూ? నేను కూడా మీకు తెలుసా? లేకపోతే నన్ను చూసి యెందుకలా తెలుసన్నట్లు నవ్వుతున్నారు?' అని అతన్ని అడిగేస్తేనో!.....అప్పుడు అనుమానం నివృత్తి అయిపోతుంది. ఇతగాని ఆలోచనలకు స్వస్తివాచకం పలకొచ్చు' అనుకుందామె.

ఈ ఆలోచన రావడమే తరువాయి, ఆమె అతనివైపు చూసి వో చిరునవ్వు విసిరింది.

అతనో అడుగు ముందే వున్నాడు.

'హలో' అన్నాడు.

ప్రతిగా ఆమె 'హలో' అంది. అని వెంటనే చేజిక్కిన అవకాశం పోనీకుండా, "మీరేం అనుకోకపోతే....మీది చాలా ఫెమిలియర్ ఫేస్‌లాగుంది నాకు. కానీ యెంత గుర్తుకు తెచ్చుకుందామనుకున్నా....యెక్కడ..... యెప్పుడు చూసేనో తెలీడం లేదు. ఇలా అడుగుతున్నందుకు

# ఆహ్లాదకర కథ!





యేమీ అనుకోకుండా....'' అంటూ ఆగిపోయింది.

"ఆc! దాందేముందిలెండి. నా పేరు సుబ్బారావు. మీరు సుందరి కదూ?'' అన్నాడు టెర్లిన్ షర్ట్‌లోని సుబ్బారావు.

ఆశ్చర్యం చోటు చేసుకుంది ఆమెలో – సుందరిలో –

దాచుకోలేని ఆశ్చర్యంతో....'అరే! తన పేరెలా తెలుసు యీ మనిషికి. సుబ్రావట – ఎవరితను? పేరు చెప్పినా జ్ఞాపకం రావటం లేదే....' – మనసులో అనుకుంది. అదే అనుమానాన్ని పైకి అడిగేసింది.

"నా పేరెలా తెలుసు మీకు?"

"అదేమిటండీ అలా అడుగుతారు? మిమ్మల్ని చూసేక మీ పేరు చెప్పుకోవటం..అదేమంత కష్టం కాదే....ఇంత అందాన్ని స్వంతం చేసుకున్న మిమ్మల్ని చూసేక యెవరయినా మీ పేరు ఠకీమని చెప్పేస్తారు" అన్నాడు సుబ్బారావు సుందరి కళ్ళల్లోకి చూస్తూ.

అందమైన అబ్బాయి మరింతందమయిన అమ్మాయిని పొగిడేడు. పొగడ్తకు మురిసిపోని అమ్మాయిలుండటం అరుదు. అంచేత సహజంగానే సుందరి సిగ్గుపడింది. గర్వపడింది. ఇష్టంతో వోసారి వోరచూపు చూసింది. అంతలోనే అతను తీసుకున్న చొరవ ఆమెకి గుర్తొచ్చింది. మళ్ళీ సహజంగానే కోపం వచ్చి అతని వైపు తీక్షణంగా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**తెలుగు కథ శతవార్షికోత్సవాల సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన కథల పోటీలో ($250) బహుమతి పొందిన కథ**

# కొలిమి

మేరెడ్డి యాదగిరి రెడ్డి

*ఉరుములు మెరుపులు.*

*రాత్రంతా జడివాన.*

*తెల్లవార్లు నిమిషం ఆగకుండా కురిసిన వాన.*

ఎండా కాలం ఎండలకు అల్లాడిన జనానికి వర్షం కాన్తంతా వూరట నిచ్చింది. రైతులంతా వ్యవసాయం పనుల్లో మునిగిపోయారు. నాగలి, కాడి, మేడి, కర్రు, గొర్రు, గొడ్డు, గోదా, విత్తనాల వేటలో పడ్డారు.

వడ్ల వీరబ్రహ్మం యింటి ముందు తెల్లవారేనరికి జనం సంతలా వచ్చి పడ్డారు. పాత నాగండ్లు, కొత్త నాగండ్లు, గుంటకలు, దంతెలు, నాగలి మొద్దులు, కర్లు, మేడి తోకలు అన్నీ తీసుకుని వచ్చి కూర్చున్న రైతులు. అదను కార్తె రోహిణి కార్తె. రోహిణిలో విత్తనాలు వేస్తే పంటలు విరగపండతాయని వాళ్ల ఆశ. అస్త్రాలన్నీ సిద్ధం చేసుకుని యుద్ధానికి సిద్ధమవుతున్న సైనికుల్లా రైతులు.

ఈరోజాగి రేపటి నుండి విత్తనాలు వేయాలి – అదీ వారి ఆలోచన. ఈ రోజు మూలబడ్డ అరకలన్నీ బాగుచేయించుకుంటే గాని రేపటికి పని నడవదు. నాగండ్లు ఎలువు సలుపు చూసుకోవాలి. కర్లు సాగబట్టించుకోవాలి. పాత నాగండ్లు సరిచేసుకోవాలి. లేకుంటే కొత్త నాగలి అమిరిచ్చుకోవాలి. కొంతమంది గోడ కానుకొని, ఇంకొంత మంది యాపచెట్టు కింద కూర్చున్నారు. అందరి చేతుల్లో ఏదో పనిముట్టు. అందరి నోట్లో పండ్ల పుల్లలు.

"అరకలు చేసినవా బ్రహ్మం" – ఉరుములేని మెరుపులా వచ్చి పడ్డాడు దొర కొండారెడ్డి.

చేయెత్తు మనిషి, సిల్కు లాల్చీ, దోతి, కండ్లద్దాలు, గుబురు మీసాలు. ఐదు వేళ్లకు ఉంగరాలు. పైన పట్టు కండువా. బెత్తం వూపుకుంటూ వచ్చాడు.

"దొరొస్తుండు దొరొస్తుండు"

"దొరాయనొస్తుండు"

అందరు దిగ్గున లేచి నిలబడ్డారు. పులిని చూచిన మేకల్లా వణికిపోయారు. నెత్తి రుమాల్లు చంకలో, నోట్లో పండ్ల పుల్లలు, చుట్టలు తీసి బొడ్లో దోపు కున్నారు. "దండం దొరా దంగం దొరా" అంటూ వంగి వంగి దండాలు పెట్టి వెనుకకు జరిగారు రైతులంతా.

చూసి చూడనట్లు తల వూపుకుంటూ బ్రహ్మం కొలిమి దగ్గరకు వెళ్లాడు కొండారెడ్డి. కర్లు సాగదీస్తున్న బ్రహ్మం లేచి నిల్చున్నాడు. గబగబా సాయ మాను కింద వున్న చెక్క కుర్చీ తెచ్చి తన పై కండువాతో దులిపాడు.

"దండం దొరవారు. కూచోండి దొరవారు" చేతులు కట్టుకుని వినయంగా నిలబడ్డాడు బ్రహ్మం.

"ఇంత పొద్దున్నే మీరు రావాల్నా జీతగాండ్ల తోలిస్తె చేసి పంపుతుండినిగదా"

"మనరకలు చేసినంకనే వేరే వాల్లయి చేసేది. పిల్లలు నేను అన్న మేల్లకు చేసిపంపుతా. జీతగాండ్ల తోలిచ్చురి" – చేతులు నలుపుతూ అన్నాడు బ్రహ్మం.

"జర తొందరగా చేసి పంపు బ్రహ్మం. అవతల జీతగాండ్లు పనీపాట లేక చెట్ల కింద కూచుంటుండ్రు. ఈ పూట నువ్వు చేసి పంపితే మాపటి ఝాము అరకలు కట్టిస్త" చెప్పాల్సిన నాల్గు మాటలు చెప్పి వెళ్ళిపోయాడు, కొడారెడ్డి.

ఊరిలో ఎవరినయినా 'ఏందిరా! రారా! పోరా!' అని దాష్టికంగా పిలిచే కొండారెడ్డి వీరబ్రహ్మాన్ని మాత్రం 'బ్రహ్మం' అనే మర్యాదగా పిలుస్తుంటాడు.

అక్కడివారంతా ఒక్కసారి వూపిరి పీల్చుకున్నారు. ఓ తుపాను వచ్చి వెలిసినట్లయింది. మల్లీ బాతాఖానీ మొదలయింది. అందరి ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది.

పెద్ద పెద్ద మొద్దులు, కొత్త నాగండ్ల మొద్దులు బ్రహ్మం పెద్దకొడుకు రామాచారి పెద్ద బాడిశతో చెక్కి నాగలి నమూనా




చేసి తమ్ముని వైపు వేస్తున్నాడు. ఎన్ని మొద్దలైనా విసుగు లేకుండా చెక్కడంలో నేర్పరి రామాచారి. అన్న చెక్కిన నాగండ్లకు వీరాచారి తొల్లువేసి ఎలువు సలువు చూసి, కర్రు, మేడి, నొగ ఎక్కించి పక్కకేస్తున్నాడు.

వాల్ల దగ్గరే పనినేర్చుకుని పనిచేస్తున్న మాదిగ లింగస్వామి పాత నాగండ్లను సరిచేస్తున్నాడు. అలనాటి వీరబ్రహ్మేంద్ర స్వామికి "కక్కయ్య" ఎంతో ఈ బ్రహ్మానికి లింగస్వామి అంత. ఎక్కువ రోజులు తిండి, పడక 'బ్రహ్మం' ఇంట్లోనే. పండగ, పబ్బాలకు కొత్త బట్టలు కుట్టిస్తుంటాడు బ్రహ్మం. పనివున్నప్పుడల్లా రోజుల కొద్దీ పనిలో సాయపడుతుంటాడు లింగస్వామి.

బ్రహ్మం కొలిమి ముందు కూర్చుని కర్లు, కొండ్లు, పలుగులు సరిచేసి పక్కకేస్తున్నాడు. చిన్న కొడుకు వీరాచారి, లింగస్వామి ఇద్దరు వాటిని నాగండ్లకు అమరుస్తున్నారు. తయారైన నాగండ్లు గోడలకు నిలబెడుతున్నారు. ఆసాములు ఒకరి తర్వాత ఒకరు వాల్ల నాగండ్లతో వాల్ల దగ్గరకు వస్తున్నారు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

ఫోన్ నెం. : పిన్ [ ]

Sub. Code No. [ ]

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**199**

1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ...............................................................